
7 ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
చిత్తూరు జిల్లా వార్తలు
మంగళవారం 14 జనవరి 2025





భోగుల్లో భోగుల్లో... భోగభాగ్యాల భోగుల్లో
భోగి మంటల... భోగుల్లో



పండుగ సంబరాల కొనుగోళ్లతో రద్దీగా చిత్తూరు చర్చివీధి





సంక్రాంతికి సర్వం సిద్ధం

కుప్పం/చిత్తూరు కల్చరల్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి):పల్లెలు, పట్టణాలు సంక్రాంతి లక్ష్మికి స్వాగతం పలికే సన్నాహాల్లో మునిగిపోయాయి. సంక్రాంతి సంబరాలకు సిద్ధమయ్యాయి. సంక్రాంతి పూజకు అవసరమైన సంబారాలను కొనుగోలు చేసేవారితో సోమవారం బజారులన్నీ కిటకిటలాడాయి. మంగళ, బుధ వారాలలో జరుపనున్న సంక్రాంతి పూజకు అవసరమైన అరటి పిలకలు, తీపి బెల్లం, చెరకు గడలు, కొత్తకుండలు, కొత్త చేటలు, రంగులు కొనుగోలు చేశారు. సంక్రాంతి రోజున స్వర్గస్తులైన పెద్దలకు బట్టలు పెట్టి పూజించుకోవడానికి, దుస్తులను బేరమాడారు. పిల్లలకు కొత్తబట్టలు కొన్నారు.కనుమ పండుగ రోజున పశువుల అలంకరణకు అవసరమైన రంగుల సరిగ కాగితాల తోరణాల కొనుగోళ్లు కూడా ముమ్మరంగా సాగాయి. ఎద్దుల మెడలో కట్టే గంటలు, పూసలు చేశారు.ఉద్యోగ, ఉపాధి కోసం నగరాలకు వలస వెళ్లిన యువత సొంతూర్లకు చేరుకున్నారు. సోమవారం తెల్లవారు జామునే నిద్రలేచి ఇళ్లముందు భోగి మంటలు వెలిగించారు.ముంగిళ్లలో రంగవల్లులను తీర్చిదిద్దారు. పిల్లలకు భోగిపళ్లు పోశారు.

గోదాదేవి ఊరేగింపు

ఐరాల(కాణిపాకం), జనవరి 13 (ఆంధ్రజ్యోతి): కాణిపాక వరదరాజస్వామి ఆలయంలో సోమవారం గోదాదేవి ఊరేగింపును వైభవంగా నిర్వహించారు. ఉదయం ఆలయంలో మూల విరాట్‌కు ఘనంగా అభిషేకం నిర్వహించారు. అనంతరం గోదాదేవి ఉత్సవ విగ్రహాన్ని కాణిపాకం పురవీధుల్లో ఊరేగించారు.



కాణిపాకంలో గోదాదేవి ఊరేగింపు



చిత్తూరులో గొబ్బి పాటలు



జల్లికట్టు జోష్

వెదురుకుప్పం, జనవరి 13(ఆంధ్రజ్యోతి): వెదురుకుప్పం మండలం మొండివెంగనపల్లి సోమవారం జల్లికట్టు పోటీలతో సందడిగా మారింది. కోడెగిత్తల యజమానులు కొమ్ములకు పట్టీలను బహుమతులుగా కట్టారు. ఉత్సాహవంతులు అల్లిలో నిలబడి కోడెగిత్తలను నిలువరించి బహుమతులను చేజిక్కించుకునే ప్రయత్నంచేశారు.





అల్లిలో పశువులను నిలువరించి బహుమతులను చేజిక్కించుకునేందుకు పోటీ పడుతున్న యువత









నారావారిపల్లెలో సందడే సందడి

- ఆటలు, ముగ్గుల పోటీలు...అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- గ్రామస్తులతో ఉల్లాసంగా గడిపిన చంద్రబాబు కుటుంబం



వివిధ పనులకు శంకుస్థాపన ఫలకాన్ని ఆవిష్కరిస్తున్న సీఎం చంద్రబాబు

తిరుపతి(వైద్యం), జనవరి 13(ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండుగ సందర్భంగా సొంతూరు నారావారిపల్లెకు సీఎం చంద్రబాబు రాకతో సందడి నెలకొంది.ఆటల పోటీల్లో అందరితో పాటు చంద్రబాబు మనవడు దేవాన్ష్ ఉత్సాహంగా పాల్గొనడం గ్రామస్తులను ఆకర్షించింది. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలతో సీఎం బిజీగా గడిపారు. కేర్ అండ్ గ్రో కంపెనీ సహకారంతో ఇప్పటికే కుప్పంలో 480 కేంద్రాల్లో అంగన్వాడీ కార్యకర్తలకు సామర్థ్య పెంపుదల కార్యక్రమాలను చేపట్టగా పిల్లల మానసిక, శారీరక, విద్యాపరమైన అంశాల్లో మెరుగైన ఫలితాలు వచ్చాయన్న చంద్రబాబు తిరుపతి జిల్లాలోనూ పైలట్ ప్రాజెక్టు కింద నారావారిపల్లె పరిధిలోని 8 అంగన్‌వాడీ కేంద్రాల్లో అమలుకు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, కేర్ అండ్ గ్రో మధ్య ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం సూక్ష్మ నీటి సాగు పథకం కింద డ్రిప్ పరికరాలను అందజేశారు.రూ.4.27 కోట్లతో నిర్మించనున్న 33 కేవీ సెమీ ఇండోర్ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన చేసిన ఆయన ఉపాధిహామీ పథకం కింద మూడు సచివాలయాల పరిధిలో రూ. 3.21 కోట్లతో 26 అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఎ.రంగంపేట జడ్పీ ఉన్నత పాఠశాలను స్టేట్ ఆఫ్ ఆర్ట్ కింద ఆదర్శవంతమైన పాఠశాలగా శ్రీసిటీ సౌజన్యంతో రూ.1.10 కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్, ఐఎఫ్‌పీ ప్యానెల్స్ కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, ఏఐ రోబోటిక్ ల్యాబ్, క్రీడా సామగ్రి తదితర పనులకు సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారు. గ్రామీణ మహిళలు ఇంటి నుంచే కిరాణా దుకాణాలకు వస్తువులను సరఫరా చేసి ఆర్థిక స్థితిగతులు మార్చుకునేలా ఈజీమార్ట్‌ను అందుబాటులోకి తెచ్చేందుకు డీఆర్డీఏ, వెలుగు సంస్థలు ముఖ్యమంత్రి సమక్షంలో ఎంవోయూ చేసుకున్నారు.

అలరించిన ముగ్గుల పోటీలు

నారావారిపల్లెలోని టీటీడీ కల్యాణ మండపం ఆవరణలో ముగ్గుల పోటీలను నిర్వహించారు.చంద్రబాబు భార్య భువనేశ్వరి, కోడలు నారా బ్రాహ్మణి తదితరులు ఈ పోటీలను పర్యవేక్షించారు. విజేతలను ఎంపిక చేశారు. అనంతరం 10.30 గంటలకు ఇంట్లో నుంచి బయటకు వచ్చిన సీఎం చంద్రబాబు ముగ్గులను పరిశీలించారు. అనంతరం విజేతలకు బహుమతులను అందించారు.అనంతరం విద్యార్థులకు నిర్వహిస్తున్న ఆటల పోటీలను కుటుంబ సభ్యులతో కలిసి సీఎం చంద్రబాబు తిలకించారు. బెలూన్ బ్లాస్టింగ్, మ్యూజికల్ చైర్స్, పొటాటో కలెక్ట్, గోతాల జంపింగ్ వంటి పోటీల్లో స్థానిక పిల్లలతో కలిసి నారా దేవాన్ష్ కూడా ఉత్సాహంగా పాల్గొన్నాడు. విజేతలకు తన సతీమణి భువనేశ్వరితో కలిసి చంద్రబాబు బహుమతులు అందించారు. బహుమతుల ప్రదానం సమయంలో వేదికపైనే ఉన్న మంత్రి నారా లోకేశ్.. కాసేపు మైక్ చేతపట్టి సందడి చేశారు.

పిల్లలతో కలిసి దేవాన్ష్ సందడి

ముఖ్యమంత్రి చంద్రబాబు మనవడు దేవాన్ష్ గ్రామంలోని పిల్లలతో కలిసిపోయి ఆటలాడాడు. ఉదయం 9 గంటల నుంచి వీరి ఇంటికి సమీపంలో క్రీడాపోటీలకు సిద్ధం చేసిన ప్రదేశంలో తోటి విద్యార్థులతో కలిసి తిరుగుతూ కనిపించాడు. 'మీకు ఏ కలర్ అంటే ఇష్టం? మీరు ఏ ఆట ఆడతారు' అంటూ అక్కడే ఉన్న విద్యార్థులతో మాట్లాడాడు. వారితో కలిసి ఎక్కువ సమయం ఆడుకున్నాడు. కొంత సేపు ఫుట్‌బాల్, పరుగు పందెం ఆడాడు. బెలూన్ బ్లాస్టింగ్, మ్యూజిక్ చైర్, గోతాలతో రన్నింగ్ వంటి క్రీడాపోటీల్లోనూ పాల్గొన్నాడు. ఒక ట్రెండు పోటీలకు సంబంధించి ప్రోత్సాహక బహుమతులూ అందుకున్నాడు. సంక్రాంతికి ప్రత్యేకంగా తయారు చేసిన ఎద్దుల బండెక్కి గ్రామంలో చక్కర్లు కొట్టాడు. చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, కలెక్టరు వెంకటేశ్వర్,ఈజీ మార్ట్ ఫౌండర్ అండ్ సీఈవో వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

90 శాతం పోలీసులు మఫ్టీలోనే



తిరుపతి(నేరవిభాగం), జనవరి 13 (ఆంధ్రజ్యోతి): నారావారిపల్లెలో సీఎం చంద్రబాబు పర్యటన నేపథ్యంలో సోమవారం ఎక్కువ మంది పోలీసులు మఫ్టీలో ఉన్నారు. బందోబస్తు విధుల్లో పాల్గొన్న దాదాపు 800 మంది పోలీసులు సాధారణ దుస్తుల్లోనే కనిపించారు. దీనిపై ఒక పోలీసు అధికారిని సంప్రదించగా.. కుప్పం పర్యటన నుంచి ప్రభుత్వ ఆదేశాల మేరకు బందోబస్తు విధుల్లో పాల్గొనే పోలీసులు యూనిఫాంలో రాకూడదని ఆదేశాలు అందాయన్నారు. గతంలో అయితే రిజర్వు, డాగ్, బాంబు స్క్వాడ్‌లు, సీఎం ప్రత్యేక బలగాలు సైతం మఫ్టీ డ్రస్‌లో కనిపించే వారు. ఈ సారి 90 శాతం మంది పోలీసులు మఫ్టీలో కనిపించడం గమనార్హం.

మద్యం విక్రయిస్తున్న ఇద్దరి అరెస్టు



పుంగనూరు రూరల్, జనవరి13(ఆంధ్రజ్యోతి): సారా, కర్ణాటక మద్యం విక్రయిస్తున్న ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. పుంగనూరు ఎక్సైజ్ సీఐ సురేశ్‌రెడ్డి కథనం మేరకు.. సోమల మండలం చింపిరెడ్డిపల్లెకి చెందిన ఎం.ప్రవీణ్(24) బస్టాప్ వద్ద సారా విక్రయిస్తూ పట్టుబడ్డాడు. అతడి నుంచి 10 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. అతడిని అరెస్టు చేశారు. ● పెద్దపంజాణి మండలం రాజుపల్లె క్రాస్ వద్ద చౌడేపల్లె మండలం గొర్నికుంటకు చెందిన రమణ(44) కర్ణాటక మద్యం 96 ప్యాకెట్లతో పట్టుబడ్డాడు. అతడిని అరెస్టు చేశారు. ఇద్దరిపై కేసు నమోదు చేశారు. ఈ దాడుల్లో ఎస్ఐ వేణుగోపాల్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ హోమియో డాక్టర్‌గా ఉమారాణి



పలమనేరు, జనవరి13 (ఆంధ్రజ్యోతి) : పలమనేరు ప్రభుత్వ హోమియో డాక్టర్‌గా డాక్టర్ ఉమారాణి నియమితులయ్యారు. ఈ మేరకు ఆయుష్ కడప రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ నుంచి సోమవారం ఉత్తర్వులు అందాయి. అనంతరం ఆమె ఎమ్మెల్యే అమరనాథరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత ఆమె బాధ్యతలు స్వీకరించారు.

శాస్త్రోక్తంగా చండీహోమం

చౌడేపల్లె, జనవరి13(ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రమైన బోయకొండ గంగమ్మ ఆలయంలో అమ్మవారికి ప్రీతికరమైన చండీహోమాన్ని శాస్త్రోక్తంగా వేదపండితులు నిర్వహించారు. సోమవారం పౌర్ణమి సందర్భంగా ఆశీర్వదమండపంలో కలశ స్థాపన చేసి, అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారి మూల మంత్రన్ని భక్తులచే పఠింప చేసి, సహస్ర కుంకుమార్చన చేయించారు. అనంతరం చండీహోమాన్ని భక్తులచే ఆచరింపచేశారు. ఈవో ఏకాంబరం పాల్గొన్నారు.

భోగి మంటల్లో కరెంటు బిల్లులు



పలమనేరు, జనవరి13 (ఆంధ్రజ్యోతి) : పలమనేరులో సీపీఎం నాయకులు సోమవారం కరెంటు బిల్లులను భోగిమంటల్లో వేసి నిరసన తెలియజేశారు. ప్రభుత్వం స్మార్టు మీటర్లు బిగించడాన్ని, విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ వారు ప్రభుత్వ దిష్టిబొమ్మను తయారు చేసి నిప్పుపెట్టి ఆ మంటల్లో విద్యుత్ బిల్లులను తగులబెట్టారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఓబుల్‌రాజు, పాకాల సుబ్రమణ్యం, మురుగేష్, క్రిష్ణారెడ్డి, విజయలక్ష్మి, సరోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

పుంగనూరు రూరల్, జనవరి13(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఈడిగపల్లె సమీపంలో పేకాట ఆడుతున్నట్లు ఆరుగురిని పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. వారి నుంచి రూ. 12940 నగదు స్వాధీనం చేసుకున్నారు. పుంగనూరు అర్బన్ సీఐ శ్రీనివాసులు కేసు నమోదు చేశారు.

వాలీబాల్ విజేత చెన్నుపాటివారిపల్లి

కల్లూరు, జనవరి 13:(ఆంధ్రజ్యోతి): పులిచెర్ల మండలం కావేటిగారిపల్లి పంచాయతీ చెన్నుపాటివారిపల్లెలో సోమ వారం జరిగిన వాలీబాల్ టోర్నమెంట్‌లో చెన్నుపాటివారిపల్లి జట్టు విజేతగా నిలిచింది. వీసీ వడ్డిపల్లి టీం రన్నరప్‌గా నిలిచింది.

యాదవ విద్యార్థులకు సహకరించాలి



పుంగనూరు, జనవరి13(ఆంధ్రజ్యోతి): యాదవ విద్యార్థుల అభివృద్ధికి ప్రతి యాదవ ఉద్యోగీ సహకరించాలని యాదవ ఉద్యోగ సంఘ పుంగనూరు డివిజన్ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యంయాదవ్ కోరారు. సోమవారం పట్టణ సమీపంలోని కృష్ణమరెడ్డిపల్లె మార్గంలోని రుక్మిణి, సత్యభామ సమేత శ్రీకృష్ణ ఆలయం వద్ద యాదవ సంఘ ఉద్యోగుల క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

కాశీవిశ్వేశ్వరుడికి పౌర్ణమి పూజలు

రామకుప్పం: స్థానిక కాశీవిశ్వేశ్వరాలయంలో గురువారం రాత్రి పౌర్ణమి పూజలు వైభవంగా జరిగాయి. అన్నదానం చేశారు.

వైభవంగా భోగి వేడుకలు



పుంగనూరులో భోగి మంటలు

కుప్పం/ పుంగనూరు రూరల్/ చౌడేపల్లె/ సోమల/ బైరెడ్డిపల్లె/ రామ కుప్పం, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): కుప్పం, పలమనేరు, పుంగనూరు నియోజకవర్గాల్లోని అన్ని మండలాల్లో సోమవారం ప్రజలు భోగి పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. తెల్లవారు జామునే నిద్రలేచి ఇళ్లముందు భోగి మంటలు వేశారు. ఇంట్లోని వ్యర్థాలను, పిడకలు, పనికిరాని ఇంట్లోని కొయ్య సామగ్రి తదితరాలను అందులో వేశారు. ఆ భోగి మంటల్లో చలికాచుకున్నారు. ముంగిళ్లలో రంగవల్లులను తీర్చిదిద్దారు. ఇళ్లముందు గొబ్బెమ్మలు ఉంచి పసుపు కుంకుమలతోపాటు పువ్వులను అలంకరించారు. స్నానం చేసి, కొత్త దుస్తులు ధరించారు. పిల్లలు, పెద్దలు భోగి సంబరాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. సోమల మండలంలో పలుచోట్ల రంగవల్లుల పోటీలు నిర్వహించారు. చిన్నారులకు మ్యూజికల్ చైర్స్ పోటీలు ఏర్పాటు చేశారు. విజేతలు స్వప్న, మౌళి, భావన, వసుధ, భార్గవీలకు శివాలయం రాయల్స్ బహుమతులు అందజేశారు.

షటిల్ టోర్నీ విజేత పుంగనూరు

సోమల, జనవరి 13(ఆంధ్రజ్యోతి) సోమల మండలం నడింపల్లె పంచాయతీ కరక మందలో ప్రేరణ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన షటిల్ బ్యాడ్మింటన్‌లో టోర్నీలో పుంగనూరు జట్టు విజేతగా నిలిచింది. సోమల జట్టు రన్నర్స్‌గా నిలిచినట్లు నిర్వాహకులు ఉదయ్, ప్రవీణ్, మనోజ్‌లు తెలిపారు. విజేత జట్టుకు నిర్వాహకులు నగదు బహు మతులు, మెడల్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ నేతలు దామోదర, జయ ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు. కాగా సోమల హైస్కూల్ ఆవరణంలో షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు సోమవారం రాత్రి ప్రారంభించనున్నారు.

త్రోబాల్ విజేత బెంగళూరు చాలెంజర్స్



చౌడేపల్లె, జనవరి13 (ఆంధ్రజ్యోతి) సంక్రాంతి పురస్కరించుకుని నిర్వ హించిన కేపీఎల్ త్రోబాల్ టోర్నీ విజేతగా బెంగళూరు చాలెంజర్స్ జట్టు నిలిచింది. నారాయణరాజు స్టేడియంలో మహిళలకు నిర్వహించిన త్రోబాల్ పోటీలలో బెంగళూరు చాలెం జర్స్ విజేతగాను, ఎర్రప్పల్లె వారియర్స్ రన్నర్స్‌గాను నిలిచారు. విజేతకు రూ.50వేలు పాపిశెట్టిపల్లె చెందిన లోకేష్, రన్నర్స్‌కు రూ.30 వేలు ఎర్రపల్లెకు చెందిన రవిరాజు బహుమతిగా అందించారు. ట్రోఫీని, బహుమతులను పారిశ్రామికవేత్త భాస్కర్‌రాజు దంపతులు అందజేశారు. పారిశ్రామికవేత్త పురుషోత్తమ రాజు పాల్గొన్నారు.

చిన్నారులకు చల్ల పంపిణీ



సోమల, జనవరి 13(ఆంధ్రజ్యోతి): భోగి పండుగ రోజున చిన్నారులకు ఇంటింటా చల్ల (అంబలి) పంపిణీ చేయడం ఆచారం. ఈ క్రమంలోనే సోమల మండలం భారతంమిట్ట, వడ్డిపల్లెలో చిన్నారులు ప్రతి ఇంటికీ వెళ్లి చల్లమ్మో చల్ల అంటూ ఆకుల్లో అంబలి పెట్టించుకున్నారు. భోగి పండుగ ముందు రోజు రాత్రి అంబలి కోసం ప్రత్యేకంగా ప్రతి ఇంటా అన్నం చేయడం, దానికి కొంత పెరుగు కలిపి ఉదయం అంబలి కోసం వచ్చే చిన్నారులకు అందజేయడం సంప్రదాయంగా వస్తోంది.

క్రీడల పట్ల మక్కువ చూపాలి



సోమల, జనవరి 13(ఆంధ్రజ్యోతి): క్రీడల పట్ల యువత మక్కువ చూపాలని ఆర్టీసీ విశ్రాంత అధికారి తమ్మిశెట్టి సోమశేఖర్, సుమన్ టీవీ సోమశేఖర్ తెలిపారు. స్థానిక హైస్కూల్లో శివాలయం రాయల్స్ ఆధ్వర్యంలో 12 జట్ల మధ్య క్రికెట్ పోటీలు మొదలయ్యాయి. తొలిరోజు పోటీలు హోరాహోరీగా సాగాయి. టీడీపీ మండల ఉపాధ్యక్షుడు పీవీ.శివశంకర్, చాణక్య ఉత్తమ ప్రతిభచూపిన క్రీడాకారులకు మెడల్ అందజేసి ప్రోత్సాహక నగదును అందజేశారు.

పవన్ కల్యాణ్‌ను కలిసిన సోమల నాయకులు



సోమల, జనవరి 13(ఆంధ్ర జ్యోతి): డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను జనసేన పార్టీ మండల అధ్యక్షుడు సూరిశెట్టి నాగ భూషణం రాయల్ సోమవారం మంగళగిరిలోని ఆ పార్టీ కార్యాలయంలో కలిశారు. ఈ నెల 20న సూరయ్యగారిపల్లెలో జరిగే 45 అడుగుల జెండా ఆవిష్కరణ కార్యక్రమం, మండలంలో పార్టీ సభ్యత్వ నమోదు గురించి వివరించారు.

మృతదేహం అప్పగింత

సోమల, జనవరి 13(ఆంధ్రజ్యోతి): సోమల మండలం నంజంపేటకు చెందిన ముండ్రి వెంకటరమణ మృత దేహాన్ని పోలీసులు అతడి కుటుంబ సభ్యులకు అప్పగించారు. సోమవారం ఉదయం సదుం - సోమల మార్గంలోని కురపల చెరువుకు సమీపంలోని రోడ్డుపక్కన ఓ వృద్ధుడి మృతదేహాన్ని సూరయ్యగారిపల్లె గ్రామస్తులు గుర్తించారు. సోమల పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ క్రమంలోనే నంజంపేటకు చెందిన వెంకటరమణ మతిస్థిమితం లేక ఇంటి నుంచి రెండు రోజుల క్రితం వెళ్లిపోయినట్లు పోలీసుల విచారణలో గుర్తించారు. కుటుంబసభ్యులకు తెలియజేసి మృతదేహాన్ని వారికి అప్పగించారు.


సంక్రాంతి
మరియు జన్మదిన
శుభాకాంక్షలు.
RISING ANDHRA
SHINING ANDHRA
ప్రజా సంక్షేమమే లక్ష్యంగా , చితూరు అభివృద్ధికి నిరంతరం
శ్రామికుడి లాగా ముందుకు సాగుతున్న
చిత్తూరు శాసనసభ్యులు మా ఆత్మీయసోదరుడు
శ్రీ గురజాల జగన్మోహన్ గారికి
హార్థిక జన్మదిన శుభాకాంక్షలు.
N AVENUE BY KONDA & GJM , NUTRINE FACTORY COMPOUND , CHITTOOR
LAUNCHING SOON...
N AVENUE :
* Mall
* 3 Star Hotel
* Luxuary villas
* Commercial Space
* High Rise Appartments
మీ...
కొండా నరేంద్ర MS USA
గ్లోబల్ వెస్ ప్రెసిడెంట్ NIVIDIA సిలికాన్ వ్యాలి , USA
ప్రముఖ పారిశ్రామిక వేత్త , ప్రకృతి వ్యవసాయ నిపుణులు
తంబళ్ళపల్లి నియోజకవర్గం

వైభవంగా సత్యనారాయణ వ్రతం



సత్యనారాయణ వ్రతం నిర్వహిస్తున్న భక్తులు

ఐరాల(కాణిపాకం), జనవరి 13(ఆంధ్రజ్యోతి): కాణిపాక వరదరాజ స్వామి ఆలయంలో సోమవారం ఉదయం సత్యనారాయణ వ్రతాన్ని వైభవంగా నిర్వహించారు. మూల విరాట్‌కు ఘనంగా అభిషేకం నిర్వహించి స్వామిని సుందరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యంకల్పించారు. ఆలయ ప్రాంగణంలో సత్యనారాయణ స్వామి చిత్రపటాన్ని ఉంచి భక్తుల చేత సత్యనారాయణ వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహింపజేశారు.

మ్యాట్రిమోని సైట్‌లో పరిచయం

- రెండో పెళ్లికి సిద్ధమన్న ఢిల్లీ యువతి
- సంపాదనను షేర్‌లో పెట్టుబడి పెట్టాలని సూచన
- తిరుపతిలో డాక్టరు నుంచి రూ.84 లక్షలు కొట్టేసిన వైనం

తిరుపతి(నేరవిభాగం), జనవరి 13(ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాలు పలు విధాలుగా మారాయి. రెండో పెళ్లి ప్రయత్నాల్లో పరిచయమైన ఓ యువతి.. చివరకు సైబర్ క్రైంకు పాల్పడి రూ.84 లక్షలు కొట్టేసింది. అలిపిరి సీఐ రాంకిషోర్ తెలిపిన ప్రకారం.. తిరుపతిలో ప్రైవేటు ప్రాక్టీస్ ప్రాక్టీసు చేస్తున్న డాక్టరు.. కుటుంబ సమస్యల నేపథ్యంలో భార్య నుంచి విడిపోయారు. రెండో పెళ్లి కోసం ఇటీవల మ్యాట్రిమోని సైట్‌లో తన వివరాలు పెట్టారు. దీన్ని గమనించిన ఢిల్లీకి చెందిన ఒక యువతి ఆన్‌లైన్ ద్వారా పరిచయమైంది. సాఫ్ట్‌వేర్ ఇంజనీరైన తనకు నెలకు రూ.1.5 లక్షల జీతం వస్తోందని చెప్పింది. అందంగా ఉన్న ఫొటోలు పెట్టింది. ఇద్దరూ కలసి వివాహం చేసుకోవాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఈ క్రమంలో నెలకు అతడికి వచ్చే ఆదాయాన్ని తెలుసుకుంది. సంపాదనంతా వృథా ఎందుకు చేస్తున్నావని చెప్పి మాయమాటలు చెప్పింది. డబ్బులు అకౌంటులో ఉంచకుండా, ఫెడెక్స్ షేర్ మార్కెట్‌లో పెట్టుబడి పెడితే రెండు మూడేళ్లకు దాదాపు ఐదు నుంచి ఆరు కోట్ల రూపాయలు వస్తాయని చెప్పింది. దీనికోసం ఆ యువతి రెండు నకిలీ యాప్‌లు పంపింది. తన ఖాతాలో ఉన్న దాదాపు రూ.84 లక్షలను ఆమె చెప్పినట్లుగా షేర్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టారు. కొద్ది నెలలకే ఆ నకిలీ యాప్‌లో ఇతడి పెట్టుబడి రూ.9 కోట్లకు పెరిగినట్లు చూపించింది. ఈ మొత్తంలో నుంచి రూ.5 కోట్లు డ్రా చేయడానికి ఆయన ప్రయత్నించారు. మీరు దాదాపు రూ.రెండు కోట్ల పన్ను చెల్లిస్తే అకౌంటులో వున్న డబ్బులు డ్రా చేసుకోవచ్చని నిర్వాహకులు చెప్పారు. దీంతో తాను మోసపోయినట్లు గ్రహించిన ఆ డాక్టరు.. అలిపిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సీఐ రాంకిషోర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భోగి మంటల్లో విద్యుత్ బిల్లుల దగ్ధం



నగరి, జనవరి 13(ఆంధ్రజ్యోతి): నగరి మున్సిపాలిటీలోని కొత్తపేటలో సీపీఎం కార్యకర్తలు, మరమగ్గ కార్మికులు రాష్ట్రప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలను వ్యతిరేకిస్తూ విద్యుత్ బిల్లులను సోమవారం భోగి మంటల్లో వేసి దగ్ధం చేశారు. మరమగ్గ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు పెరుమాళ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు నాటి ప్రతిపక్షనేత, నేటి సీఎం చంద్రబాబు విద్యుత్ ఛార్జీలను పెంచబోమని మాటిచ్చి తీరా గెలిచాక ఇంధన సర్దుబాటు ఛార్జీలు, ట్రూ అప్ ఛార్జీలంటూ పేర్లు మార్చి విద్యుత్ బిల్లులను పెంచి పేద, బడుగు బలహీన వర్గాలపై భారం మోపం దారుణమన్నారు. ప్రభుత్వం ఇకనైనా తన వైఖరిని మార్చుకుని విద్యుత్ బిల్లులను తగ్గించకుంటే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో జగదీష్, షణ్ముగం, అయ్యప్పన్, ధనపాల్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా అనిల్‌కుమార్

నింద్ర, జనవరి 13(ఆంధ్రజ్యోతి): వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండల కోఆప్షన్ సభ్యులు అనిల్ కుమార్ నియమితులయ్యారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శిగా తనను ఎంపిక చేసిన జిల్లా పార్టీ అధ్యక్షుడు భూమన కరుణాకర్‌రెడ్డికి, మాజీ మంత్రి రోజాకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ పటిష్ఠతకు కృషి చేస్తానని అన్నారు.

జడివానలో సంక్రాంతి వారపు సంత



వెదురుకుప్పం, జనవరి 13(ఆంధ్రజ్యోతి): జడివానలో సంక్రాంతి ప్రత్యేక వారపు సంత సోమవారం వెదురుకుప్పంలో జరిగింది. ఇక్కడ వారపు సంత ప్రతి మంగళవారం జరుగుతుంది. కానీ, సంక్రాంతిని పురస్కరించుకుని సోమవారం నిర్వహించారు. ఈ వారపు సంతకు షెడ్డు, కనీస వసతులు లేకపోవడంతో వెదురుకుప్పం-పచ్చికాపల్లం రహదారిలో రోడ్డుకిరువైపులా జరుగుతుంది. సోమవారం జడివాన కురుస్తున్నప్పటికీ సంతలో క్రయ, విక్రయాలు కొనసాగాయి.

సంప్రదాయంగా ఆరుద్రోత్సవం



197 రామాపురంలో ఆరుద్రోత్సవాన్ని నిర్వహిస్తున్న గ్రామస్థులు

గుడిపాల, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని 197 రామాపురం గ్రామంలో వెలసివున్న జ్ఞానప్రసూనాంబ సమేత యజ్ఞేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ఆరుద్రోత్సవాన్ని మల్లెల నాయుడి వంశస్థులు సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఉదయం స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొల్పి అభిషేక కార్యక్రమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించి ఉత్సవ మూర్తులైన స్వామి అమ్మవార్లను విశేషంగా అలంకరించి నంది వాహనంపై రామాపుర పురవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో మల్లెల నాయుడు వంశస్థులు, గ్రామపెద్దలు స్వామివారి సేవలో పాల్గొన్నారు.

క్యాలెండరు ఆవిష్కరణ

వెదురుకుప్పం, జనవరి 13(ఆంధ్రజ్యోతి): కార్వేటినగరంలో సోమవారం యాదవ ఉద్యోగుల సంఘం క్యాలెండరును కానగలమ్మ దేవాలయం వద్ద ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు మోహన్‌మురళి, గురుమూర్తి యాదవ్ పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు



రాస్ ఆధ్వర్యంలో జరిగిన సంక్రాంతి సంబరాల్లో ఎమ్మెల్యే భానుప్రకాష్

నగరి, జనవరి 13(ఆంధ్రజ్యోతి): తిరుపతిలో రాస్ ఆధ్వర్యంలో జరిగిన సంక్రాంతి సంబరాల్లో ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో ప్రజలు సంక్రాంతి, భోగి పండుగలను ఆనందోత్సాహాలతో జరుపుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా భోగి మంటలు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

ఘనంగా ఆరుద్ర నక్షత్ర పూజలు

చిత్తూరు కల్చరల్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): స్థానిక కామాక్షి అంబికా సమేత అగస్తీశ్వరాలయంలో సోమవారం స్వామి వారికి ఆరుద్ర నక్షత్ర పూజలు ఘనంగా నిర్వహించారు. అర్చకులు శివకుమార్ స్వామి అమ్మవార్లకు అభిషేకం, పూజలు చేసి ఉత్సవ మూర్తులను పురవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఈవో, సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు



కుటుంబ సమేతంగా భోగి మంటలు వేస్తున్న రోజా

నగరి, జనవరి 13(ఆంధ్రజ్యోతి): మాజీ మంత్రి ఆర్కే రోజా నగరిలోని తన స్వగృహంలో సోమవారం కుటుంబ సమేతంగా భోగి మంటలు వేసి పాటలు డ్యాన్సులతో హంగామా చేశారు. పండుగ సమయంలో బంధువులతో ఆప్యాయతలు పంచుకుంటే బంధాలు, బంధుత్వాలు మరింత బలపడుతాయని పేర్కొన్నారు.

టీడీపీ నేత గంగయ్య ఆకస్మిక మృతి



టీడీపీ నేత మృతికి నివాళులర్పిస్తున్న చిట్టిబాబు నాయుడు, కిషన్



గంగయ్య (ఫైల్‌ఫొటో)

వెదురుకుప్పం, జనవరి 13(ఆంధ్రజ్యోతి): వెదురుకుప్పం మండలం మొండివెంగనపల్లి గ్రామ పంచాయతీ బండమీదఇండ్లు గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నేత, టీఎన్‌టీయూసీ జీడీనెల్లూరు నియోజకవర్గ ఉపాధ్యక్షులు పోటుగారి గంగయ్య(45) సోమవారం ఆకస్మికంగా కన్నుమూశారని కుటుంబీకులు తెలిపారు. మంగళవారం స్వగ్రామంలో అంత్యక్రియలు జరుగుతాయని చెప్పారు. ఈ సమాచారం తెలుసుకున్న టీడీపీ, వైసీపీ, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బండమీదఇండ్లు గ్రామానికి చేరుకుని భౌతికకాయాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. గంగయ్య మృతి టీడీపీకి తీరని లోటని రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి భీమనేని చిట్టిబాబు నాయుడు, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు గురుసాల కిషన్ చంద్, క్లస్టర్ ఇన్‌చార్జి పి.మోహన్‌మురళి వేర్వేరుగా తెలిపారు. ఆ గ్రామానికి చేరుకుని మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తన సోదరుడు, గంగయ్య హఠాన్మరణం మొండివెంగనపల్లి పంచాయతీకి తీరని లోటని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పోటుగారి భాస్కర్ తెలిపారు. ఆయన మృతి బాధాకరమని ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

సైనిక్ స్కూల్ ప్రవేశ దరఖాస్తు గడువు పొడిగింపు

తిరుపతి(విద్య), జనవరి 13 (ఆంధ్రజ్యోతి): సైనిక్ పాఠశాలల్లో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు గడువు తేదీని పొడిగించినట్లు కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షుడు, విశ్వం ఉచిత పోటీ పరీక్షల సమాచార కేంద్రం అధినేత డాక్టర్ ఎన్.విశ్వనాథరెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికిగాను 6, 9 తరగతుల్లో ప్రవేశాలకు ఎంపిక పరీక్ష రాసి, ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ నెల 23వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఇతర వివరాలకు 86888 88802 / 93999 76999నంబర్లలో సంప్రదించవచ్చని విశ్వనాథరెడ్డి తెలిపారు.

వృద్ధ దంపతులను చూసి చలించి.. తక్షణమే పింఛను మంజూరు చేయించి..



వృద్ధ దంపతులతో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు

తిరుపతి(వైద్యం), జనవరి 13 (ఆంధ్రజ్యోతి): నారావారిపల్లిలో సోమవారం సంక్రాంతి వేడుకల్లో పాల్గొని ఇంటికి వెళుతున్న సీఎం చంద్రబాబు తనకోసం వేచి ఉన్న వృద్ధ దంపతులను గమనించి ఆగారు. సమస్య ఏమిటని ఆరా తీశారు. 'మాది చంద్రగిరి మండలం భీమవరం గ్రామం. నా భర్త ఐదేళ్లుగా పక్షవాతంతో బాధపడుతున్నాడు. మాకు వేరే జీవనాధారం లేదు. దివ్యాంగ పెన్షన్ ఇచ్చి ఆదుకోండి' అని నాగరాజమ్మ(62) కోరింది. వారి పరిస్థితికి చలించిన సీఎం వెంటనే ఆమె భర్త సుబ్బరామయ్యకు దివ్యాంగ పెన్షను మంజూరుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ వెంకటేశ్వర్‌ను ఆదేశించారు. దీంతో ఆ వృద్ధ దంపతులు సీఎంకు చేతులెత్తి కృతజ్ఞతలు తెలిపారు.

తిరుమల ఘాట్‌లో అదుపుతప్పిన బస్సు

పలువురు భక్తులకు స్వల్ప గాయాలు

తిరుమల, జనవరి13(ఆంధ్రజ్యోతి): తిరుమల రెండవ ఘాట్‌రోడ్డులో సోమవారం ఆర్టీసీ బస్సు అదుపు తప్పడంతో 13 మంది భక్తులు స్వల్పంగా గాయపడ్డారు. శ్రీకాళహస్తి డిపో బస్సు సోమవారం మధ్యాహ్నం 19 మంది భక్తులు, ఉద్యోగులతో తిరుపతి నుంచి తిరుమలకు బయలుదేరింది. ఘాట్‌మార్గంలోని 13వ కిలోమీటరు వద్ద బస్సు అదుపు తప్పికుడి వైపు కొండను ఢీకొంది. బస్ వెనుకభాగం రోడ్డుకు అడ్డంగా వెళ్లిపోయింది. దీంతో 13 మంది గాయపడ్డారు. మరో ఆరుగురు చిన్నపాటి చిన్న చిన్న గాయాలతో బయటపడ్డారు. బస్సు రోడ్డుకు అడ్డుగా నిలిచిపోవడంతో వాహనాలన్నీ నిలిచిపోయాయి. దాదాపు అలిపిరి వరకు ట్రాఫిక్ స్తంభించింది. క్షతగాత్రులకు తిరుమలలో అశ్విని, తిరుపతిలోని రుయా ఆస్పత్రికి తరలించి వైద్యం చేశారు. టీటీడీ ఆటోక్లినిక్, ట్రాఫిక్ పోలీసులు ఘటన ప్రాంతానికి చేరుకుని బస్సును క్రేన్ సహాయంతో పక్కకు తొలగించారు. ట్రాఫిక్ క్లియర్ చేశారు. ప్రమాద కారణాలపై డ్రైవర్ రవి, భక్తులను పోలీసులు విచారిస్తున్నారు.



ప్రమాదానికి గురైన ఆర్టీసీ బస్సు

జాతీయ బాడీబిల్డింగ్ పోటీలలో ప్రతిభ



తిరుపతి(క్రీడలు), జనవరి 13 (ఆంధ్రజ్యోతి): మధ్యప్రదేశ్‌లో ఇటీవల జరిగిన మిస్టర్ ఇండియా జూనియర్ నేషనల్ బాడీబిల్డింగ్, మెన్‌ఫిజిక్ ఛాంపియన్‌షిప్-2025లో తిరుపతి క్రీడాకారులు ప్రతిభచాటారు. 55కిలోల విభాగంలో టి.వెంకటేష్, 65కిలోల విభాగంలో జి.లీలాసాగర్ రెండోస్థానం కైవసం చేసుకుని, సిల్వర్ మెడల్స్ సాధించారు. వీరు వచ్చేనెల 20 నుంచి 25వ తేదీ వరకు మస్కట్‌దేశంలో జరిగే ఏషియన్ బాడీబిల్డింగ్ ఛాంపియన్‌షిప్‌కు అర్హత సాధించారు.

ఆకట్టుకున్న నృత్య రూపకం



తిరుపతి అర్బన్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి) : ధనుర్మాసం చివరి రోజును పురస్కరించుకుని టీటీడీ సోమవారం అన్నమాచార్య కళామందిరంలో నిర్వహించిన గోదాదేవి కల్యాణం నృత్యరూపకం ఆద్యంతం భక్తిపారవశ్యంతో సాగింది. ప్రముఖ నృత్య కళాకారిణి డాక్టర్ ఉషారాణి శిష్యురాలు ఎం.భానుజా బృందం ప్రదర్శించిన నృత్య రూపకం ఆహూతులను మంత్రముగ్ధులను చేసింది.

రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులు వేగవంతం

తిరుపతి(సెంట్రల్) జనవరి 13 (ఆంధ్రజ్యోతి): తిరుపతి రైల్వేస్టేషన్ సుందరీకరణలో భాగంగా ఉత్తరం వైపు జరుగుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచారు. ఇప్పటికే దక్షిణం వైపు ప్రధాన భవన నిర్మాణం పూర్తి చేశారు. రెండు భవనాలను అనుసంధానం చేసే పనులు 80 శాతం పూర్తయ్యాయి. రెండు రోజుల క్రితం బాధ్యతలు తీసుకున్న గుంతకల్లు రైల్వే డివిజన్ మేనేజరు చంద్రశేఖర్ గుప్తా నిర్మాణాలను పరిశీలించారు. నిర్దీత సమయంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఆ మేరకు అధికారులు ఉత్తరం వైపు నిర్మాణ పనుల్లో వేగం పెంచారు.

కాలినడకన తిరుమలకు క్రికెటర్ నితీష్‌కుమార్‌రెడ్డి



తిరుమల, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): ఇండియన్ యంగ్ క్రికెటర్ నితీష్‌కుమార్ రెడ్డి సోమవారం కాలినడకన తిరుమలకు వచ్చారు. శ్రీవారి మెట్టు మార్గం ద్వారా ఆయన సోమవారం రాత్రి తిరుమలకు చేరుకున్నారు. మంగళవారం ఉదయం శ్రీవారిని దర్శించుకోనున్నారు.

శ్రీవారి ఆలయం ముందు భోగి సంబరాలు



తిరుమల, జనవరి 13 (ఆంధ్రజ్యోతి):సంక్రాంతి పండుగ సందర్భంగా తిరుమల శ్రీవారి ఆలయం ముందు సోమవారం వేకువజాము భోగి మంటలు వేశారు. (ఆలయ మహద్వారం వద్ద టీటీడీ అధికారులు, సిబ్బంది సంప్రదాయంగా వేశారు. భక్తులు కూడా సంబరాల్లో పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు. చైర్మన్ కార్యాలయంలోనూ భోగి సంబరాలు జరిగాయి. బోర్డు చైర్మన్ బీఆర్ నాయుడు, సిబ్బంది భోగిమంటలు వేశారు. తిరుమల బాలాజీనగర్‌లో స్థానికులు తమ ఇళ్ల ముందు భోగి వేయడంతో బాలాజీనగర్ మొత్తం సందడిగా మారింది.

డ్రిప్ ఇరిగేషన్ పరికరాల పంపిణీ

తిరుపతి(ఎంఆర్‌పల్లె), జనవరి 13(ఆంధ్రజ్యోతి): నారావారిపల్లిలో సీఎం చంద్రబాబు చేతుల మీదుగా పలువురు రైతులకు సూక్ష్మ నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను సోమవారం అందజేశారు. జిల్లా సూక్ష్మ నీటిపారుదల శాఖ అధికారి సతీష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక సూక్ష్మ నీటిపారుదల శాఖకు నిధులు, పరికరాలు అందజేస్తోందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డ్రిప్ ఇరిగేషన్ వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే పులివర్తి నాని పాల్గొన్నారు.

రెండు బస్సులు ఢీకొని 30 మందికి గాయాలు



కళ్యాణీ డ్యామ్ వద్ద ఢీ కొన్న బస్సులు - క్షతగాత్రులకు చికిత్స

చంద్రగిరి, జనవరి 13(ఆంధ్రజ్యోతి): స్థానిక జాతీయ రహదారిలో కల్యాణి డ్యామ్ మలుపు వద్ద రెండు బస్సులు ఢీకొని 30మంది గాయపడ్డారు. పోలీసుల కథనం మేరకు సోమవారం తిరుపతి నుంచి పీలేరు వెళ్ళుతున్న ఆర్టీసీ బస్సు డ్యామ్ మలుపు వద్ద అదుపు తప్పింది. అదే సమయంలో ఎదురుగా వస్తున్న మరో ఆర్టీసీ బస్సును ఢీ కొంది. ఈప్రమాదంలో మదనపల్లె డిపో బస్సు ముందు భాగం నుజ్జునుజ్జయింది. ఆ బస్ డ్రైవర్ వెంకరమణక తీవ్ర గాయాలయ్యాయి.


రెండు బస్సుల్లో సుమారు 29 మంది గాయపడ్డారు. క్షతగాత్రులను 108 వాహనంలో తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. బస్సులో ఇరుక్కుపోయిన డ్రైవర్ వెంకటరమణను అతి కష్టంపై బయటకు తీసి ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంతో రెండు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. పోలీసులు రెండు బస్సులను పక్కకు తొలగించి ట్రాఫిక్ క్రమబద్ధీకరించారు. కాగా తలకోన సందర్శనకు వచ్చి తిరిగి కారులో వెళ్ళుతున్న వైద్యులు సాయి, హరి, మణిలు క్షతగాత్రులకు ప్రథమ చికిత్స చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆగమోక్తంగా ఆరుద్ర అభిషేకం



స్వామి అమ్మవార్లకు పూజలు చేస్తున్న దృశ్యం

శ్రీకాళహస్తి, జనవరి 13(ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తీశ్వరాలయంలో సోమవారం ఆరుద్ర అభిషేకం ఆగమోక్తంగా జరిగింది. ధనుర్మాసంలో ప్రత్యేకించి వేడినీటి(ఉష్ణోదక)తో మూలవిరాట్‌ను అభిషేకించడం ఆనవాయితీ. ధనుర్మాసం పరమశివుడి జన్మ నక్షత్రమైన ఆరుద్రతో ఆయనకు ఎంతో ప్రీతికరమైన సోమవారం కలిసి రావడంతో ఈ అభిషేకం ప్రత్యేక విశిష్టతను సంతరించుకుంది. వేకువజామున 3గంటలకు జేగంటలు మోగించి ఉత్సవం ఆరంభించారు. అనంతరంఆలయంలో స్వామిఅమ్మవార్ల మేలుకొలుపు తరువాత 6గంటలకు నిజరూప దర్శనంతో లింగోద్భవ కాలాభిషేకం వేదమంత్రోచ్ఛరణల మధ్య ఆచరించారు. ఆలయంలోపల కట్టెలపొయ్యిపై వేడినీటినిసిద్ధంచేశారు. స్వామివారికి నిర్వహించిన వేడినీటితో ఉష్ణోదక అభిషేకం భక్తులకు కనువిందు చేసింది. అనంతరం నటరాజస్వామికి గంధం, పసుపు, కుంకుమ, పంచామృతం, విభూది వంటి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని సుందరంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. భక్తులు పెద్దసంఖ్యలో దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈవో బాపిరెడ్డి, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



నీటిని కాస్తున్న దృశ్యం



పురవీధుల్లో ఊరేగుతున్న స్వామి అమ్మవార్లు

సార్.. పక్షుల పండుగకు రండి



తిరుపతి(విద్య), జనవరి 13(ఆంధ్రజ్యోతి): సూళ్లూరుపేట వేదికగా ఈనెల 18 నుంచి మూడు రోజులపాటు జరిగే పక్షుల పండుగకు రావాలంటూసీఎం చంద్రబాబును ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, కలెక్టర్, జిల్లా టూరిజం కౌన్సిల్ చైర్మన్ ఎస్.వెంకటేశ్వర్ ఆహ్వానించారు. ఈ మేరకు సోమవారం రాత్రి నారావారిపల్లెలో సీఎంను కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తదితరులున్నారు.



శ్రీనివాసంలో గొడుగులతో బయటకు వస్తున్న భక్తులు

తిరుపతిలో చిరుజల్లులు

తిరుపతి అర్బన్, జనవరి 13(ఆంధ్రజ్యోతి): నగరంలో సోమవారం పలుమార్లు చిరుజల్లులు కురిశాయి. ఈ కారణంగా భోగి మంటలకు కొంతమేర అంతరాయం కలిగింది. మంగళవారం సంక్రాంతి పండుగ కావడంతో కావాల్సిన సామగ్రి కొనుగోలుకు వర్షంలో తడుస్తూనే వెళ్లాల్సి వచ్చింది. వాణిజ్య సముదాయాలు, పురవీధులల్లో తడిసిముద్దయ్యారు. మరో వైపు వైకుంఠ ద్వార దర్శన టోకెన్ల కోసం వచ్చిన భక్తులకు అవస్థలు తప్పలేదు. ఆర్టీసీ బస్టాండులో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రాంగణమంతా చిత్తడిగా తయారవడం, గుంతల్లో నీరు నిల్వ కారణంగా అవస్థలు పడ్డారు.



సెంట్రల్ బస్టాండులో..

కమనీయం
గోదాదేవి కల్యాణం

చిత్తూరు కల్చరల్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): స్థానిక కోదండ రామాలయంలో ధనుర్మాసం చివరి రోజైన సోమవారం భోగి పండుగ సందర్భంగా గోదాదేవి, రంగనాథ స్వామిల కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. నగరంలోని శ్రీకలెక్షన్ అధినేత బద్రినారాయణ ఉభయంతో శ్రీవల్లీ పుత్తూరు నుంచి తెప్పించిన పూలమాలలను స్వామి అమ్మవార్లకు ఈవో సుబ్రమణ్యం నాయుడు ఆధ్వర్యంలో అర్చక బృందానికి సమర్పించారు. అనంతరం శ్రీరంగపట్నం సాంప్రదాయంలో ఆండాళ్, పెరుమాళ్ల కల్యాణాన్ని అర్చకులు వేణుగోపాల్ బృందం భక్తులకు అత్యంత కమణీయంగా నిర్వహించి, స్వామి అమ్మవార్ల కల్యాణోత్సవ అక్షింతలు, తలంబ్రాలు, అవివాహితులకు కంకణాలు, తీర్థప్రసాదాలు అందజేశారు.



చిత్తూరు కోదండ రామాలయంలో గోదాదేవి కల్యాణం

నగరి (ఆంధ్రజ్యోతి): నగరి మున్సిపాలిటీ పరిధిలోని కరియమాణిక్య



కరియమాణిక్యస్వామి ఆలయంలో పాల్గొన్న ఎమ్మెల్యే భానుప్రకాష్

స్వామి ఆలయంలో సోమవారం గోదాదేవి కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. సుమారు 500 మంది మహిళా భక్తులు ఆంజనేయస్వామి ఆలయం నుంచి పట్టువస్త్రాలను, పండ్లు, పాలు, శివాలయం నుంచి పసుపును ఊరేగింపుగా కరియమాణిక్యస్వామి ఆలయానికి తీసుకొచ్చారు. తిరుమల దేవస్థానం నుంచి వచ్చిన పండితులు కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ కల్యాణోత్సవంలో పాల్గొని వేదపండితుల ఆశీర్వాదం పొందారు. ఆలయ అధికారులు వెంకటరమణ, గుణశేఖర్, శివప్రసాద్, జ్యోతి నాయుడు, గుణశేఖర్, రాజశేఖర్, చిట్టి, వెంకటేశులు, అశోక్‌రాయల్, భక్తులు పాల్గొన్నారు.

నింద్ర (ఆంధ్రజ్యోతి): నింద్రలోని ప్రసన్న వినాయక ఆలయంలో రంగనాథ స్వామి, గోదాదేవి కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. అన్నదానం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



నింద్రలో గోదాదేవి కల్యాణోత్సవం

ఐరాల(కాణిపాకం) (ఆంధ్రజ్యోతి): కాణిపాక వరదరాజస్వామి ఆలయంలో సోమవారం గోదాదేవి ఊరేగింపును వైభవంగా నిర్వహించారు. ఉదయం ఆలయంలో మూల విరాట్‌కు ఘనంగా అభిషేకం నిర్వహించారు. అనంతరం గోదాదేవి ఉత్సవ విగ్రహాన్ని కాణిపాకం పురవీధుల్లో ఊరేగించారు. కాణిపాకానికి చెందిన ధనంజయయాదవ్, కుటుంబ సభ్యులు ఉభయదారులుగా వ్యవహరించారు.



చిత్తూరు
జీడీ నెల్లూరు/పూతలపట్టు/నగరి

అర్ధగిరిలో ఘనంగా పౌర్ణమి వేడుకలు



సుదర్శన హోమం నిర్వహిస్తున్న ఆలయ అర్చకులు


తవణంపల్లె, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రం అర్ధగిరి వీరాంజనేయస్వామి ఆలయంలో సోమవారం పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు వేణుగోపాలాచార్యులు ఆధ్వర్యంలో ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, సుదర్శన హోమం నిర్వహించారు. భక్తులకు దర్శనం గావించి, స్వామివారి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. సాయంత్రం స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి మేళ తాళాల నడుమ ప్రాకారోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు.

అతిగా మద్యం తాగి లారీ డ్రైవర్ మృతి



మృతిచెందిన చంద్రశేఖర్

యాదమరి, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): మద్యానికి బానిసైన ఓ లారీ డ్రైవర్ అతిగా మద్యం సేవించి మరణించిన సంఘటన యాదమరి మండల పరిధిలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. తమిళనాడు రాష్ట్రం సేలం జిల్లా కొట్టగౌండంపట్టి గ్రామానికి చెందిన పెరుమాళ్ కుమారుడు చంద్రశేఖర్ (50) వృత్తిరీత్యా లారీ డ్రైవర్. గత వారం విజయవాడ నుంచి తమిళనాడుకు లారీలో సరుకు రవాణాచేస్తూ యాదమరి మండల కేంద్రంలో వాహనం ఆపి గత మూడురోజులుగా పూటుగా మద్యం సేవించాడు. స్థానికులు గమనించి లారీపై వున్న ఫోన్ నెంబర్ ఆధారంగా యజమానికి సమాచారం అందించారు. యజమాని మరో డ్రైవర్‌ను పంపి లారీ తీసుకెళ్లాడు. చంద్రశేఖర్ స్పృహ తప్పి ఉండడంతో అక్కడే వదిలివెళ్లారు. అతిగా మద్యం తీసుకోవడం వలన ఆదివారం రాత్రి గంగమ్మ ఆలయ సమీపంలో మరణించాడు. సోమవారం సాయంత్రం మృతదేహాన్ని బంధువులు తమ స్వగ్రామానికి తరలించారు. సంఘటనపై ఎలాంటి ఫిర్యాదు నమోదు కాలేదని పోలీసులు తెలిపారు.



ఘనంగా సంక్రాంతి సంబరాలు



దిగువమాఘంలో భోగి మంటలు వేస్తున్న గల్లా కుటుంబ సభ్యులు

తవణంపల్లె, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దిగువమాఘంలో మాజీ మంత్రి గల్లా అరుణకుమారి, అమరరాజా గ్రూపు వ్యవస్థాపకులు గల్లా రామచంద్ర నాయుడు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గల్లా కుటుంబ సభ్యులు గ్రామస్తులతో కలిసి ఉదయం భోగి మంటలు వేశారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గల్లా అరుణ కుమారి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దిగువమాఘంలో గ్రామస్తులతో కలిసి సంక్రాంతి పండుగ జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. పాతకాలం నాటి సంస్కృతి, సాంప్రదాయాలు భావితరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ గల్లా జయదేవ్, రమాదేవి, హీరో గల్లా అశోక్, హర్ష, విక్రమ్, గల్లా కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చిత్తూరు రూరల్, (ఆంధ్ర జ్యోతి): చిత్తూరు రూరల్ మండలంలో భోగి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. సోమవారం తెల్లవారు జామున భోగి మంటలు వేయగా, యువత, పెద్దలు ఉత్సాహంగా పాల్గొన్నారు. మాజీ జడ్పీ చైర్‌పర్సన్ గీర్వాణి, చంద్రప్రకాష్‌లు భోగి మంటలు వేసి, ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.



మాజీ జడ్పీ చైర్‌పర్సన్ గీర్వాణి ఇంటి వద్ద భోగి మంటలు వేస్తున్న దృశ్యం

ఐరాల,(కాణిపాకం)(ఆంధ్రజ్యోతి): ఐరాల మండలంలో సోమవారం భోగి పండుగను ప్రజలు వైభవంగా నిర్వహించారు. వేకువ జామునే తలంటు పోసుకొని నూతన వస్త్రాలు ధరించారు. అనంతరం వారివారి ఇళ్ల ముందర పెద్ద కొయ్యలు, పాత వస్తువులు వేసి భోగి మంటలు వేశారు. చిన్నారులు భోగి పాటలు పాడుతూ చిందులు వేశారు.

విజయపురం (ఆంధ్రజ్యోతి): మండలంలో వేకువజామున ప్రజలు భోగి మంటలు వేసి సంక్రాంతి పండుగకు స్వాగతం పలికారు. భోగి మంటల చుట్టూ గొబ్బెమ్మలను కొడుతూ సందడి చేశారు. మండలం నుండి కనకమ్మ సత్రం, తిరుత్తణి, నగరి, పిచ్చాటూరు, కనకమ్మసత్రం ప్రాంతాలకు వెళ్లి కిరాణా సామగ్రి కొనుగోలు చేశారు. పిల్లలకు ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సంక్రాంతి ముగ్గులు అబ్బురపరచాయి.

ముసురు వాన



నగరంలోని మిట్టూరులో కురుస్తున్న చిరుజల్లులు

చిత్తూరు అర్బన్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం కారణంగా సోమవారం ఉదయం నుంచి రాత్రివరకు నగరంలో చిరుజల్లులతో కూడిన వర్షం కురిసింది. సంక్రాంతి పండుగ నేపథ్యంలో నగరంలోని వస్త్రదుకాణాలు, పండ్లు, పువ్వుల దుకాణాలు, చిరువ్యాపారులు ఎంతో ఆశతో దుకాణాల్లో ఎదురుచూసినా... వర్షం దెబ్బకు అవి అడియాశలయ్యాయి. సోమవారం ఉదయం 7 గంటలకు ప్రారంభమైన వాన రాత్రి వరకు పలు దఫాలుగా తెరపిచ్చి మరలా కురిసింది. దీనికి తోడు చలి కూడా ప్రజలను వణికించింది. వీధి వ్యాపారులు, వస్త్రదుకాణాలు, తోపుడు బండ్లు, తినుబండారాల వ్యాపారులు తీవ్రంగా నష్టపోయారు. ముసురు వాన కారణంగా వీధులన్నీ బురదమయమయ్యాయి. దీంతో పండుగ సామగ్రిని కొనుగోలు చేసేందుకు ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

మాజీ మంత్రి చెంగారెడ్డి జన్మదిన వేడుకలు

నింద్ర, జనవరి 13(ఆంధ్రజ్యోతి): మాజీ మంత్రి చెంగారెడ్డి 93వ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. శ్రీశైలం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ చక్రపాణి రెడ్డి, చెంగారెడ్డిని గజమాలతో సత్కరించి శాలువ కప్పి కేక్ కట్ చేయించారు. అదేవిధంగా నింద్ర మండలానికి చెందిన చెంగారెడ్డి అభిమానులు కూడా శాలువాలు, పూలమాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు దొరవేలు రెడ్డి, కొప్పేడు, ఎంపీడీసీ భాస్కర్ రెడ్డి, శివయ్య, గిరి, కైలాసయ్య, జయమూర్తి నాయుడు, మనోహర్ నాయుడు, గోపీ నాయుడు, ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శిగా విజయబాబు

శ్రీరంగరాజపురం, జనవరి 13(ఆంధ్రజ్యోతి): ఎస్ఆర్‌పురం మండలం 49.కొత్తపల్లె మాజీ సర్పంచ్, జాతీయ కాపు సంఘం చిత్తూరు పార్లమెంటరీ శాఖ అధ్యక్షులు, ఎ.విజయబాబును వైసీపీ జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శిగా నియమించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వైసీపీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు భూమన కరుణాకరరెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి, వైసీపీ నేతలు విజయానందరెడ్డి, కృపాలక్ష్మికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

షటిల్ టోర్నీ విజేత పుంగనూరు

సోమల, జనవరి 13(ఆంధ్రజ్యోతి) సోమల మండలం నడింపల్లె పంచాయతీ కరక మందలో ప్రేరణ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన షటిల్ బ్యాడ్మింటన్‌లో టోర్నీలో పుంగనూరు జట్టు విజేతగా నిలిచింది. సోమల జట్టు రన్నర్స్‌గా నిలిచినట్లు నిర్వాహకులు ఉదయ్, ప్రవీణ్, మనోజ్‌లు తెలిపారు. విజేత జట్టుకు నిర్వాహకులు నగదు బహుమతులు, మెడల్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయూ నేతలు దామోదర, జయ ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు. కాగా సోమల ఫైన్యూకల్ ఆవరణంలో షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు సోమవారం రాత్రి ప్రారంభించనున్నారు.

శాస్త్రోక్తంగా చండీహోమం

చౌడేపల్లె, జనవరి13(ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రమైన బోయకొండ గంగమ్మ ఆలయంలో అమ్మవారికి ప్రీతికరమైన చండీ హోమాన్ని శాస్త్రోక్తంగా వేదపండితులు నిర్వహించారు. సోమవారం పౌర్ణమి సందర్భంగా ఆశీర్వదమండపంలో కలశ స్థాపన చేసి, అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారి మూల మంత్రన్ని భక్తులచే పఠింప చేసి, సహస్ర కుంకుమార్చన చేయించారు. అనంతరం చండీహోమాన్ని భక్తులచే ఆచరింపచేశారు. కార్యక్రమంలో ఈవో ఏకాంబరం పాల్గొన్నారు.



ఎమ్మెల్యే
గురజాల జగన్మోహన్
జన్మదిన ప్రత్యేక అనుబంధం

అభివృద్ధికి దిక్సూచిగా
చిత్తూరు

**పేదల పక్షాన పోరాడే తత్వం...
ఆపదలో ఉన్నవారిని ఆదుకునే నైజం...
సేవలకు నిలువెత్తు నిదర్శనం...
చంద్రన్న సైనికుడిగా...
మంత్రి నారా లోకేష్ ఆత్మీయుడిగా
గురజాల జగన్మోహన్ నాయుడు స్థానం
చిత్తూరు ప్రజల హృదయాల్లో పదిలం.
ఆయన చిత్తశుద్ధి, విశ్వసనీయతలను
గుర్తించి నారా చంద్రబాబు నాయుడు
చిత్తూరు టీడీపీ అభ్యర్థిగా ఎంపిక
చేశారు. ఆయన నమ్మకాన్ని వమ్ము
చేయకుండా ఎన్నికల్లో విజయం
సాధించారు. అభివృద్ధి.. సంక్షేమం, సేవా
కార్యక్రమాలతో రేపటి తరాల ఉన్నతి
కోసం అహర్నిశలు శ్రమిస్తున్న
దార్శనికుడు. చిత్తూరు రాజకీయ
చరిత్రను తిరగరాసిన ... చిత్తూరుకు
వెలుగులు తెచ్చిన సూర్యుడు
గురజాల జగన్మోహన్ నాయుడు.**

దశాబ్దాలుగా ఎన్నడూ లేనివిధంగా చిత్తూరు నియోజకవర్గ శాసనసభ్యుడు గురజాల జగన్మోహన్ నాయుడి ఆధ్వర్యంలో అభివృద్ధి పనులతో దూసుకుపోతోంది. రహదారుల విస్తరణ, పార్కుల అభివృద్ధి, చెరువుల సుందరీకరణ వంటి ఎన్నో అభివృద్ధి పనులను చేస్తున్నారు. దీంతోపాటు జీజేఎం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. చిత్తూరు నియోజకవర్గ దశ, దిశ మార్చుతూ ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయేలా పాలన సాగిస్తున్నారు.


నగర అభివృద్ధిపై దృష్టి

చిత్తూరు ఎమ్మెల్యేగా గెలిచిన గురజాల జగన్మోహన్ నగర అభివృద్ధిపై దృష్టి సారించారు.కేంద్రీయ విద్యాలయ స్థాపనకు సంబంధించి స్థల సేకరణ జరిగింది. ఎమ్మెల్యే చొరవతో అడవిపల్లె రిజర్వాయర్ నుంచి 0.785 టీఎంసీల నీళ్లను ప్రభుత్వం చిత్తూరుకు కేటాయిస్తూ ఇటీవల ఉత్తర్వులు ఇచ్చింది.ఈ పనులు పూర్తయి నీళ్లు నగరానికి వచ్చేందుకు కాస్త ఆలస్యమవుతుంది కాబట్టి నియోజకవర్గంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు ఇప్పటి వరకు 50 బోర్లను తవ్వారు.న్యూట్రిన్ ఫ్యాక్టరీని కొనుగోలు చేసి అక్కడ అనేకరకాల మాల్స్, థియేటర్స్ ఏర్పాటు చేస్తున్నారు.15 నూతన ఆర్టీసీ బస్సులు ప్రారంభించారు. చిత్తూరు కార్పొరేషన్ పరిధిలోని 14వ డివిజన్ ప్రశాంత్‌నగర్‌లో ముస్లింమైనార్టీల సౌకర్యార్థం ఈద్గా నిర్మాణానికి భూమి పూజ చేశారు.

చెరువుల సుందరీకరణ...

చిత్తూరు నియోజకవర్గంలో పలు చెరువుల సుందరీకరణకు నాంది పలికారు. గంగినేని చెరువు, కట్టమంచి చెరువులను అభివృద్ధి చేసి నగరంలో ఆహ్లాదకర వాతావరణాన్ని నెలకొల్పేందుకు చర్యలు తీసుకుంటున్నారు. చెరువుల వద్ద మహనీయుల విగ్రహాలను ఏర్పాటుచేసి గంగినేనిపార్కులో సొంత నిధులతో హాలు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.చిత్తూరు పాత బస్టాండు స్థానంలో అధునాతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నారు.





ప్రజా దర్బార్ ఏర్పాటు

చిత్తూరు నియోజకవర్గ పరిధిలోని 50 డివిజన్ల ప్రజలతో పాటు గుడిపాల, చిత్తూరు మండలాలకు చెందిన ప్రజలు సమస్యల పరిష్కారం కోసం లక్ష్మీనగర్ కాలనీలో ప్రజాదర్బార్‌ను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు.

వరద బాధితులకు రూ.కోటి సరుకుల పంపిణీ

వరద బాధితుల సహాయార్థం విజయవాడలోని 16వ డివిజన్‌లో సహాయక చర్యల్లో పాల్గొన్న గురజాల జగన్మోహన్. బాధితులకు రూ. కోటికి పైగా నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. చిత్తూరు ప్రజలకు పిలుపునివ్వడంతో వారి అందించిన సరుకులతో పాటు జీజేఎం ఫౌండేషన్ విరాళంతో కలిపి పంపిణీ చేశారు.

ఎన్టీఆర్ కీర్తి.... చంద్రబాబు స్ఫూర్తి

ఎన్టీఆర్ ఆదర్శ రాజకీయం, ఆయన కీర్తి.. చంద్రబాబు స్ఫూర్తి.. నారా లోకేష్ తపన చూసే రాజకీయాల్లో వచ్చా. పుట్టి పెరిగిన ప్రాంతం దశాబ్దాలుగా వెనుకబడి ఉంది. మూడు రాష్ట్రాలకు సరిహద్దున ఉన్న ఈ ప్రాంతం అభివృద్ధి అయ్యేందుకు అపార అవకాశాలున్నాయి. అయినా యువత ఉపాధి కోసం పొరుగు రాష్ట్రాలకు వలస వెళ్లాల్సి వస్తోంది. చిత్తూరును అభివృద్ధి చేయాలని ఇక్కడే తల్లిదండ్రులతో స్థిరపడి ఉండాలనేదే నా ఆకాంక్ష. అందుకోసం చిత్తూరులో పరిశ్రమలను స్థాపించేందుకు కృషి చేస్తున్నాను.

- గురజాల జగన్మోహన్



పొంగలి తయారీలో ఎమ్మెల్యే సతీమణి

గురజాల జన్మదిన వేడుకలకు ఏర్పాట్లు

చిత్తూరు నియోజకవర్గ శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ జన్మదినం సందర్భంగా బుధవారం వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు నాయకులు, కార్యకర్తలు ఏర్పాట్లు చేస్తున్నారు. చిత్తూరు నియోజకవర్గమంతా బ్యానర్లు, కటౌట్‌లతో నింపేశారు. సుమారు 25వేల మందికి భోజన ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా పలమనేరు రోడ్డులోని 11 ఎకరాల న్యూట్రిన్ ఫ్యాక్టరీ ఆవరణంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ప్రత్యేక ఆకర్షణగా సాంస్కృతిక కార్యక్రమాలుంటాయి.

న్యూట్రిన్ ఫ్యాక్టరీ ఆవరణంలో వైద్య శిబిరానికి ఏర్పాట్లు



● **సేవా కార్యక్రమాలు**

తోపుడు బండ్లు, పానీపూరి బండ్లు, టీ బంకులను టీడీపీ కార్యకర్తలకు, మోటారు సైకిళ్ళను తెలుగు మహిళా కార్యకర్తలకు పంపిణీ చేయనున్నారు.పేద కార్యకర్తలకు సైకిళ్లను పంపిణీ చేయనున్నారు.

● **వైద్య శిబిరం ఏర్పాటు**

న్యూట్రిన్ ఫ్యాక్టరీ ఆవరణంలో ఎన్టీయార్ ట్రస్టు, జీజేఎం చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేస్తున్నారు. బుధవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నడిచే ఈ శిబిరంలో ఉచిత కంటి పరీక్షలు, అద్దాల పంపిణీతో పాటు గుండె జబ్బు పరీక్షలు, జనరల్ టెస్టులు, ఎముకల పరీక్ష, దంత వైద్య శిబిరం తదితర వాటిని ఏర్పాటు చేస్తున్నారు.



కుటుంబ సభ్యులతో భోగి మంటలు వేస్తున్న ఎమ్మెల్యే జగన్మోహన్

సంప్రదాయబద్ధంగా సంక్రాంతి సంబరాలు

చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ నివాసంలో సోమవారం సంస్కృతి, సంప్రదాయం ఉట్టిపడేలా భోగి పండగను ఉత్సాహంగా జరుపుకున్నారు.ఉదయమే ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో కలిసి సాంప్రదాయబద్ధంగా భోగి మంటలు వేశారు.అనంతరం సంక్రాంతి సంబరాలను గుర్తు చేస్తూ గంగిరెద్దుకు ధాన్యం తినిపించారు. సరదాగా కోడి పుంజులను బరిలోకి దింపారు. ఈ సందర్భంగా మహిళలు గొబ్బి పాటలు పాడారు. కొత్త కుండలో పొంగళ్లు పెట్టి దేవుడికి నైవేద్యం సమర్పించి పూజలు చేశారు. అందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు.



సంప్రదాయంగా ఆరుద్రోత్సవం



197 రామాపురంలో ఆరుద్రోత్సవాన్ని నిర్వహిస్తున్న గ్రామస్థులు

గుడిపాల, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని 197 రామాపురం గ్రామంలో వెలసివున్న జ్ఞానప్రసూనాంబ సమేత యజ్ఞేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ఆరుద్రోత్సవాన్ని మల్లెల నాయుడి వంశస్థులు సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఉదయం స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొల్పి అభిషేక కార్యక్రమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించి ఉత్సవ మూర్తులైన స్వామి అమ్మవార్లను విశేషంగా అలంకరించి నంది వాహనంపై రామాపుర పురవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో మల్లెల నాయుడు వంశస్థులు, గ్రామపెద్దలు స్వామివారి సేవలో పాల్గొన్నారు.

క్యాలెండరు ఆవిష్కరణ

వెదురుకుప్పం, జనవరి 13(ఆంధ్రజ్యోతి): కార్వేటినగరంలో సోమవారం యాదవ ఉద్యోగుల సంఘం క్యాలెండరును కానగలమ్మ దేవాలయం వద్ద ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు మోహన్‌మురళి, గురుమూర్తి యాదవ్ పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు



రాస్ ఆధ్వర్యంలో జరిగిన సంక్రాంతి సంబరాల్లో ఎమ్మెల్యే భానుప్రకాష్

నగరి, జనవరి 13(ఆంధ్రజ్యోతి): తిరుపతిలో రాస్ ఆధ్వర్యంలో జరిగిన సంక్రాంతి సంబరాల్లో ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో ప్రజలు సంక్రాంతి, భోగి పండుగలను ఆనందోత్సాహాలతో జరుపుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా భోగి మంటలు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

ఘనంగా ఆరుద్ర నక్షత్ర పూజలు

చిత్తూరు కల్చరల్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): స్థానిక కామాక్షి అంబికా సమేత అగస్థీశ్వరాలయంలో సోమవారం స్వామి వారికి ఆరుద్ర నక్షత్ర పూజలు ఘనంగా నిర్వహించారు. అర్చకులు శివకుమార్ స్వామి అమ్మవార్లకు అభిషేకం, పూజలు చేసి ఉత్సవ మూర్తులను పురవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఈవో, సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

సంప్రదాయాన్ని మరచిపోకూడదు



ముగ్గులను పరిశీలిస్తున్న చెన్నకేశవులు నాయుడు

గుడిపాల, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి అంటేనే సంప్రదాయమని, దానిని ఎవరూ మరిచిపోకూడదని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ తండ్రి, జీజేఎం చారిటబుల్ ఫౌండేషన్ నిర్వాహకులు చెన్నకేశవులు నాయుడు అన్నారు. సోమవారం మండలంలోని ఏఎల్ పురంలో ముగ్గుల పోటీలను సర్పంచ్ గుర్రప్ప నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చెన్నకేశవులు నాయుడు, మండల టీడీపీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు పాల్గొని, ముగ్గులపోటీల్లో గెలుపొందినవారికి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుబ్బా నాయుడు, ఏఎల్ పురం యూత్ తదితరులు పాల్గొన్నారు.





భోగి మంటల్లో విద్యుత్ బిల్లుల దగ్ధం



నగరి, జనవరి 13(ఆంధ్రజ్యోతి): నగరి మున్సిపాలిటీలోని కొత్తపేటలో సీపీఎం కార్యకర్తలు, మరమగ్గ కార్మికులు రాష్ట్రప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలను వ్యతిరేకిస్తూ విద్యుత్ బిల్లులను సోమవారం భోగి మంటల్లో వేసి దగ్ధం చేశారు. మరమగ్గ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు పెరుమాళ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు నాటి ప్రతిపక్షనేత, నేటి సీఎం చంద్రబాబు విద్యుత్ ఛార్జీలను పెంచబోమని మాటిచ్చి తీరా గెలిచాక ఇంధన సర్దుబాటు ఛార్జీలు, ట్రూ అప్ ఛార్జీలంటూ పేర్లు మార్చి విద్యుత్ బిల్లులను పెంచి పేద, బడుగు బలహీన వర్గాలపై భారం మోపం దారుణమన్నారు. ప్రభుత్వం ఇకనైనా తన వైఖరిని మార్చుకుని విద్యుత్ బిల్లులను తగ్గించకుంటే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో జగదీష్, షణ్ముగం, అయ్యప్పన్, ధనపాల్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా అనిల్‌కుమార్

నింద్ర, జనవరి 13(ఆంధ్రజ్యోతి): వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండల కోఆప్షన్ సభ్యులు అనిల్ కుమార్ నియమితులయ్యారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శిగా తనను ఎంపిక చేసిన జిల్లా పార్టీ అధ్యక్షుడు భూమన కరుణాకర్‌రెడ్డికి, మాజీ మంత్రి రోజాకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ పటిష్ఠతకు కృషి చేస్తానని అన్నారు.

జడివానలో సంక్రాంతి వారపు సంత



వెదురుకుప్పం, జనవరి 13(ఆంధ్రజ్యోతి): జడివానలో సంక్రాంతి ప్రత్యేక వారపు సంత సోమవారం వెదురుకుప్పంలో జరిగింది. ఇక్కడ వారపు సంత ప్రతి మంగళవారం జరుగుతుంది. కానీ, సంక్రాంతిని పురస్కరించుకుని సోమవారం నిర్వహించారు. ఈ వారపు సంతకు షెడ్డు, కనీస వసతులు లేకపోవడంతో వెదురుకుప్పం-పచ్చికాపల్లం రహదారిలో రోడ్డుకిరువైపులా జరుగుతుంది. సోమవారం జడివాన కురుస్తున్నప్పటికీ సంతలో క్రయ, విక్రయాలు కొనసాగాయి.

వైభవంగా సత్యనారాయణ వ్రతం



సత్యనారాయణ వ్రతం నిర్వహిస్తున్న భక్తులు

ఐరాల(కాణిపాకం), జనవరి 13(ఆంధ్రజ్యోతి): కాణిపాక వరదరాజ స్వామి ఆలయంలో సోమవారం ఉదయం సత్యనారాయణ వ్రతాన్ని వైభవంగా నిర్వహించారు. మూల విరాట్‌కు ఘనంగా అభిషేకం నిర్వహించి స్వామిని సుందరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యంకల్పించారు. ఆలయ ప్రాంగణంలో సత్యనారాయణ స్వామి చిత్రపటాన్ని ఉంచి భక్తుల చేత సత్యనారాయణ వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహింపజేశారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు



కుటుంబ సమేతంగా భోగి మంటలు వేస్తున్న రోజా

నగరి, జనవరి 13(ఆంధ్రజ్యోతి): మాజీ మంత్రి ఆర్కే రోజా నగరిలోని తన స్వగృహంలో సోమవారం కుటుంబ సమేతంగా భోగి మంటలు వేసి పాటలు డ్యాన్సులతో హంగామా చేశారు. పండుగ సమయంలో బంధువులతో ఆప్యాయతలు పంచుకుంటే బంధాలు, బంధుత్వాలు మరింత బలపడుతాయని పేర్కొన్నారు.

టీడీపీ నేత గంగయ్య ఆకస్మిక మృతి



టీడీపీ నేత మృతికి నివాళులర్పిస్తున్న చిట్టిబాబు నాయుడు, కిషన్



గంగయ్య (ఫైల్‌ఫొటో)

వెదురుకుప్పం, జనవరి 13(ఆంధ్రజ్యోతి): వెదురుకుప్పం మండలం మొండివెంగనపల్లి గ్రామ పంచాయతీ బండమీదఇండ్లు గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నేత, టీఎస్‌టీయూసీ జీడీనెల్లూరు నియోజకవర్గ ఉపాధ్యక్షులు పోటుగారి గంగయ్య(45) సోమవారం ఆకస్మికంగా కన్నుమూశారని కుటుంబీకులు తెలిపారు. మంగళవారం స్వగ్రామంలో అంత్యక్రియలు జరుగుతాయని చెప్పారు. ఈ సమాచారం తెలుసుకున్న టీడీపీ, వైసీపీ, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బండమీదఇండ్లు గ్రామానికి చేరుకుని భౌతికకాయాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. గంగయ్య మృతి టీడీపీకి తీరని లోటని రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి భీమనేని చిట్టిబాబు నాయుడు, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు గురుసాల కిషన్ చంద్, క్లస్టర్ ఇన్‌చార్జి పి.మోహన్‌మురళి వేర్వేరుగా తెలిపారు. ఆ గ్రామానికి చేరుకుని మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తన సోదరుడు, గంగయ్య హఠాన్మరణం మొండివెంగనపల్లి పంచాయతీకి తీరని లోటని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పోటుగారి భాస్కర్ తెలిపారు. ఆయన మృతి బాధాకరమని ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.


చిత్తూరు అభివృద్ధి ప్రదాత స్నేహశీలి,
ప్రజాసేవయే పరమావధిగా భావించే
మా సోదర సమానులు, జన హృదయనేత
శ్రీ గురజాల జగన్‌మోహన్ గారికి
జన్మదిన
శుభాకాంక్షలు
శ్రీ గురజాల జగన్‌మోహన్
ఎమ్మెల్యే, చిత్తూరు
శ్రీ నారా చంద్రబాబు నాయుడు
ముఖ్యమంత్రివర్యులు
చిత్తూరు నియోజకవర్గ తెలుగు మహిళలు


Happy Birthday
GURAJALA JAGAN GARU
జన్మదిన శుభాకాంక్షలు
చిత్తూరు ప్రజల అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తూ...
పరిశ్రమలకు పూర్వవైభవం తీసుకురావడానికి సలహాలు,
సూచనలు అందిస్తూ, గ్రానైట్స్ పరిశ్రమ నిలదొక్కుకునేందుకు
మా అభివృద్ధికి సహకరిస్తున్న చిత్తూరు ఎమ్మెల్యే
శ్రీ గురజాల జగన్ మోహన్ గారికి
మా హార్థిక శుభాకాంక్షలు.
చిత్తూరు గ్రానైట్ ఫ్యాక్టరీ & క్వారీ
ఓనర్స్ అసోషియేషన్, చిత్తూరు జిల్లా


జన్మదిన శుభాకాంక్షలు
ముస్లీం మైనారిటీ సమస్యల
పరిష్కారం కోసం
నిరంతరం ఉద్యమిస్తూ..
అందరి అభిమానాన్ని చూరగొన్న
మా ప్రియతమ నాయకులు , చిత్తూరు ఎమ్మెల్యే
శ్రీ గురజాల జగన్మోహన్ గారికి
మా హార్థిక జన్మదిన శుభాకాంక్షలు.
చిత్తూరు నియోజకవర్గ ముస్లీం మైనారిటీ సోదరులు


జన్మదిన శుభాకాంక్షలు
GJM CHARITABLE FOUNDATION (R)
Happy birthday to our beloved Founder Chairman
GJM sir
GJM CHARITABLE FOUNDATION
KARNATAKA - ANDHRA PRADESH